ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.10.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ సీజన్‌లో వరి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.
2. రాష్ట్రంలో మాదకద్రవ్యాల ముప్పును ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులను 'డ్రగ్ సోల్జర్స్' గా నియమించింది.
3. దక్షిణ మధ్య రైల్వే ఘటేస్కర్ నుండి యాదాద్రి వరకు బహుళ-మోడల్ రవాణా వ్యవస్థను పొడిగించనుంది.
4. ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి మీదుగా ఎర్రుపాలెం - నంబూరు మధ్య 57 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

---------

**UITAM:**

ఈ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల కేటాయింపుతో వరి సేకరణకు విస్తృతమైన ఏర్పాట్లు చేసిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సూర్యాపేటలోని ఐడీఓసీ లో మాట్లాడుతూ మంత్రి - అన్ని కొనుగోలు కేంద్రాల్లో తగిన శిక్షణ కల వర్కర్లు, సరైన నిల్వ సదుపాయం, అవసరమైన పరికరాలతో సహా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**PTC/SRPT**

**డ్రగ్ సోల్జర్స్:**

మాదకద్రవ్యాల మహమ్మారిని ఎదుర్కోవడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను 'డ్రగ్ సోల్జర్స్'గా నియమించింది. ఈ సైనికుల్లో పాఠశాలఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,

రెవెన్యూ అధికారులు ఉన్నారు. డ్రగ్స్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం పారామెడికల్ సిబ్బంది, వైద్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉద్యోగులతో కూడిన కమిటీలను కూడా ఏర్పాటు చేసింది. 'డ్రగ్ సోల్జర్స్' తమ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వాడకాన్ని గుర్తించి నిరోధించేందుకు ప్రత్యేక శిక్షణ పొందుతారు.

**PN**

**KISHANREDDY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 40 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వరంగల్‌లో 650 కోట్ల రూపాయలతో రైల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. సికింద్రబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తవుతాయని,చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఘటకేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ సేవలు పొడిగించాలని నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఇందు కోసం 605 కోట్ల రూపాయలు వెచ్చిస్తారని మంత్రి తెలిపారు. రైల్వే అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేసినా, ఎంఎంటీఎస్ రెండవ ఫేజ్ కింద సర్వీసును పొడిగిస్తున్నామని స్పష్టం చేశారు. మొత్తం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 33 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

SDP

**SCR:**

అంతకుముందు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నేతృత్వంలో ఈరోజు సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో సమావేశం జరిగింది. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైల్వే ప్రాజెక్టుల పురోగతికి సంబంధించిన అంశాలపై

వారు చర్చించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి, ఎంపీలు కావ్య, రఘునందన్‌రావు, డీకే అరుణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పిఎన్

**పీహెచ్‌సీ:**

సంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఈరోజు ప్రారంభించారు. హత్నూర మండలం దౌల్తాబాద్‌లో 1 కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలంగాణ మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

PTC/SR

**జీవన్‌రెడ్డి:**

పార్టీ ఫిరాయింపుదారుల పట్ల కాంగ్రెస్ అధిష్టానం - ప్రత్యేక వైఖరి అవలంభిస్తున్నదని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్‌గాంధీకి రాసిన లేఖలో - ఇటీవల పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మళ్లీ పార్టీలోకి చేర్చుకున్న విషయాన్ని ప్రస్తావించారు. బిఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యేని పార్టీలోకి స్వాగతించడంతో సహా ఇటీవలి పరిణామాలపై జీవన్ రెడ్డి తన ఆవేదనను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని, తన జిల్లాలో జరుగుతున్న సంఘటనల పట్ల 8 ఏళ్లుగా తాను మానసిక క్షోభను అనుభవిస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

డెస్క్

**పోలియో డే:**

ఈరోజు ప్రపంచ పోలియో దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రధానంగా పిల్లల్లో కలిగే ఈ పోలియో వ్యాధిని అంతమొందించేందుకు ప్రపంచ దేశాలు ఈరోజు తమ ప్రయత్నాలు కొనసాగిస్తాయి. "గ్లోబల్ మిషన్ ప్రతి బిడ్డను చేరుతుంది" అనేది – "ప్రపంచ పోలియో

దినోత్సవం 2024" ఇతివృత్తం. పోలియో మహమ్మారి నుండి ప్రతి బిడ్డను రక్షించడానికి పోలియో టీకా ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి ఈరోజును పాటిస్తారు.

NSD

**CCEA- RAIL:**

ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి మీదుగా ఎర్రుపాలెం - నంబూరు మధ్య 57 కిలోమీటర్ల మేర 2 వేల రెండు వందల కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ CCEA ఈరోజు ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రివర్గ సమావేశం అనంతరం న్యూఢిల్లీలో సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ - కొత్త రైలు మార్గ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ విజయవాడ, గుంటూరు, తెలంగాణలోని ఖమ్మం జిల్లాల మీదుగా కొనసాగుతుందని చెప్పారు. వివిధ ప్రాంతాలను అనుసంధానం చేయడం, ఇప్పటికే ఉన్న రైలు మార్గాల సామర్థ్యాన్ని పెంచడం, రవాణా నెట్‌వర్క్ లను మెరుగుపరచడం ద్వారా రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని, తద్వారా సరఫరాలు క్రమబద్ధీకరించబడతాయని, ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని మంత్రి తెలియచేశారు.

NSD

**బెయిల్:**

లైంగిక వేధింపుల కేసులో నిందితుడైన టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు హైకోర్టు ఈరోజు బెయిల్ మంజూరు చేసింది. జానీ మాస్టర్‌పై అతనితో పని చేసిన ఒక మహిళ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

డెస్క్

**కేటీఆర్:**

రాష్ట్ర ప్రభుత్వం - 165 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను, 20 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడం అన్యాయమని - బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సస్పెండ్ చేసి ఆందోళనలు చేసే వారి హక్కులను కాలరాస్తోందని తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డెస్క్

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 24th Oct, 2024**

**SDP:HR** **(Released at 16:20)** **PAGE NO: 01**

**FEE:** Students from different intermediate and degree colleges staged a protest demanding immediate release of pending scholarships and fee reimbursements from the State government at the camp office of Bhongir MLA K Anil Kumar Reddy at Hyderabad today. Chanting slogans against the government, the students gathered in front of the MLA's camp office, holding placards and raising their voices. The students criticized the government for its inability to disburse scholarships, calling it a shameful act. The protesters also pointed out the absence of a dedicated Education minister in the State. The students vowed to continue their agitation until their demands were met, highlighting the urgent need for financial support to continue their education. PTC/HYD 10

**RYTHU BAROSA:** Tension prevailed at Chinna Chintakunta mandal in Mahabubnagar district with farmers staging a protest demanding the State Government to extend assistance under Rythu Bharosa scheme. Raising slogans against the Congress government, the farmers assembled in large numbers at Pardipur village in the district today. The BRS party leaders and workers also joined the protest.As the farmers and BRS workers were staging protests, the police booked cases against 20 farmers and BRS workers. Later the BRS workers and farmers took out a rally from the police station to crossroads in protest against the police high handedness. Later, they also formed human chain in the mandal headquarters and raised slogans against the government. PTC/MBBN 10

**BAIL:**Tollywood Choreographer Jani Master accused in sexual assault case has been granted bail by High Court today. Jani Master, was accused of sexual assault by a woman who worked